శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## విద్యాబుద్ధులు నేర్పే గురువుకు ఏ ఒక్కరూ సాటిరారు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** విద్యాబుద్ధులు నేర్పే గురువుకు ఏ ఒక్కరూ సాటిరారని..విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించి వారు ఉత్తమ పౌరులుగా ఉన్నతస్థానాలకు చేరుకొనేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్చక్రధర్‌బాబు పేర్కొన్నారు. గురుపూజోత్సవం పురస్కరించుకొని సోమవారం నెల్లూరులోని శ్రీవెంకటేశ్వర కస్తూర్బా కళాక్షేత్రంలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవం-2022 కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కలెక్టర్ అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి పురస్కరించుకొని ఏటా గురుపూజోత్సవం జరుపుకుంటున్నామన్నారు. విద్యాబుద్ధులు నేర్పే గురువుకు ఏ ఒక్కరూ సాటిరారన్న ఆయయన భారతీయ సమాజంలో గురువులకు ప్రత్యేకస్థానం వుందన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగాన్ని సాధారణ ఉద్యోగంగా భావించవద్దన్న చక్రధర్‌బాబు ప్రతి విద్యార్థికి విద్యతోపాటు దేశభక్తిని పెంపొందిస్తూ మంచి ప్రవృత్తిని ఇవ్వాల్సిన బాధ్యత గురువులపై వుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంచి ప్రమాణాలతో విద్యా సంస్కరణలకు శ్రీకారం చుట్టిందన్న కలెక్టర్ అందులో భాగంగానే దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నాడు-నేడ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. నాడు-నేడు రెండవవిడతలో రాష్ట్రంలోనే అత్యధికంగా నెల్లూరుజిల్లాలో రూ. 460 కోట్ల రూపాయలతో 1400 పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతోందన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఆజాదీ సే అంత్యోదయ తక్ కార్యక్రమం కింద జిల్లాకు జాతీయ అవార్డు రావడం జిల్లాకు గర్వకారణమన్న ఆయన అన్ని శాఖల సమిష్టికృషితోనే ఇది సాధ్యమైందన్నారు. గురుపూజోత్సవం పురస్కరించుకొని జిల్లాలో 75 మంది ఉత్తమ గురువులను సత్కారాలకు ఎంపిక చేశామన్న కలెక్టర్ గురువులందరూ సత్కారాలకు అర్హులేనన్నారు.

**విజ్ఞానాన్ని పెంపొందించేది గురువులే..ఎమ్మెల్సీ**

కార్యక్రమంలో పాల్గొన్న శానసమండలి సభ్యులు వాకాటి నారాయణరెడ్డి మాట్లాడుతూ విజ్ఞానాన్ని పెంపొందించేది గురువులేనని. అటువంటి గురువులను గౌరవించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై వుందన్నారు. ఉపాధ్యాయవృత్తికే వన్నె తేవడంతోపాటు రాష్ట్ర ప్రధమ పౌరుడిగా పనిచేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం మంచి సంప్రదాయమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి మాట్లాడుతూ విద్యతోనే ఉన్నతస్థాయికి చేరుకోవడం జరుగుతుందని. విద్యార్థులను మంచి పౌరులుగా. ఒక క్రమశిక్షణ బాటలో. ఉన్నతస్థాయిలో నిలబెట్టేవారే ఉపాధ్యాయులన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రెడ్‌క్రాస్ నెల్లూరుయూనిట్ చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ విద్యావైద్యరంగాలకు ఒక ప్రాధాన్యత, ప్రాముఖ్యత వుందన్నారు. ప్రపంచం గర్వించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను కలెక్టర్ దుశ్శాలువాలు..జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రమేష్, సమగ్ర శిక్షె ఏపిడీ ఉషారాణి, జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పై సమీక్ష

**నెల్లూరు సెప్టెంబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం పరిధిలోకి వచ్చే వ్యాధులన్నింటికీ ఉచిత వైద్యం చేయాలని ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని దర్గామిట్టలో ఉన్న ఏసిఎస్సార్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రివ్యూ మీటింగు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా కాన్పులు చేయాలని, సీజనల్ వ్యాధులతో బాధపడేవారిని, అబ్‌నార్మల్ సమస్యలేమైన ఎదురైతే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తృతస్థాయిలో అమలు చేయాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య, నెట్‌వర్క్ హాస్పిటల్స్ డాక్టర్లు పాల్గొన్నారు.

# సిఎం పర్యటనకు సర్వం సిద్ధం



**సంగం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 6 వ తేది గౌతంరెడ్డి సంఘం బ్యారేజి నిర్మాణం ప్రారంబోత్సవం చేసేందుకు సర్వం సిద్ధమైందని వ వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మంత్రి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చక్రదర్‌బాబు, జిల్లా ఎస్‌పి విజయరావుతో కలిసి ఆయన సభావేదికను, హెలిప్యాడ్‌ను, బ్యారేజి వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. సంగంలో మేకపాటి గౌతంరెడ్డి సంగం బ్యారేజిని, దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి విగ్రహాని ్న, దివంగత నేత మేకపాటి గౌతంరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. 2006లో దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసిన సంగం బ్యారేజిని, ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంబించడం శుభపరిణామమని అన్నారు. ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని కోరారు. అనంతరం నెల్లూరు నగర శాసనసభ్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతు పనులు పూర్తి కాలేదని తెలుగుదేశం నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. గౌతంరెడ్డి సంగం బ్యారేజి, నెల్లూరు బ్యారేజిలు రెండు ప్రారంభించిన వైసిపి ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుగంగ ప్రాజక్టు స్పెషల్ కలెక్టర్ బాపిరెడ్డి, ఏఎస్‌పి హిమవతి, చీప్ ఇంజనీర్ హరినారాయణరెడ్డి, సోమశిల ఎస్‌ఇ వెంకటరమణారెడ్డి, డిఆర్‌డిఎ డ్వామా పీడిలు సాంబశివారెడ్డి, వెంకట్రావ్, డిపిఒ ధనలక్ష్మి, విద్యుత్‌శాఖ ఎస్‌ఇ విజయ్‌కుమార్‌రెడ్డి, నెల్లూరు, ఆత్మకూరు ఆర్‌డిఒలు మలోల, కరుణకుమారి, వైసిపి నాయకులు పాల్గోన్నారు.



## పకడ్బందీగా ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు



**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం రెండు బ్యారేజీల నిర్మాణాల ప్రారంభోత్సవానికి రానున్నారని, దీనికి సంబంధించి సోమవారం వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ తదితర ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. హెలిప్యాడ్ తదితర ప్రాంతాల్లో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

ఆయన జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు, మాజీ మంత్రి అనిల్‌కుమార్ తదితరులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ డి. హరిత, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నెల్లూరు టౌన్ డీఎస్పీ అబ్దుల్ సుభాన్, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి జిల్లా పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్, జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబులతో కలిసి మంత్రి నెల్లూరు బ్యారేజ్‌ను, కోవూరు హెలీప్యాడ్‌ను సందర్శించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి అనంతరం మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు పెన్నా-మేకపాటి సంగం బ్యారేజ్‌ప్రారంభం కొన్ని గంటలలోనే జరుగనుందన్నారు. ఇది జిల్లాలో చారిత్రాత్మకఘట్టంగా పేర్కొన్న ఆయన దశాబ్దాల రైతులకలను ముఖ్యమంత్రి నెరవేర్చనున్నారన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసిన రెండు బ్యారేజ్‌లను ఆయన తనయుడు వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రారంభిస్తుండడం శుభపరిణామమన్నారు. బ్రిటీష్ ప్రభుత్వహయాంలో కాటన్‌దొర తర్వాత నీటి ప్రాజెక్ట్‌ల గురించి ఆలోచించిన ఏకైకవ్యక్తి రాజశేఖర్‌రెడ్డిగా ఆయన పేర్కొన్నారు. సీఎం పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టామన్న ఆయన పెన్నా బ్యారేజ్ వద్ద వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహం, పైలానన ఆవిష్కరణ అనంతరం బ్యారేజ్ గేట్లు ఎత్తి ముఖ్యమంత్రి నెల్లూరు బ్యారేజ్‌ను ప్రారంభిస్తాం ్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటన విజయ వంతానికి అందరూ సహకరించాలని కోరారు.

**ఓర్వలేకనే అసత్య ప్రచారాలు : సిటీ ఎమ్మెల్యే**

నెల్లూరుసిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ బ్యారేజ్ పనులు పూర్తికాలేదని కావాలనే తెలుగుదేశంపార్టీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. తమ హయాంలో బ్యారేజ్‌ను ప్రారంభించలేక ఓర్వలేనితనంతోనే ఈ విధంగా ప్రచారాలు చేస్తున్నారన్నారు. 150 ఏళ్ళ అన్నదాతల కలలను ముఖ్యమంత్రి నెరవేరుస్తున్నా రన్న ఆయన నెల్లూరు-సంగం బ్యారేజ్‌లను ప్రారంభించడం తమ ప్రభుత్వ ఘనతగా పేర్కొన్నారు.

టీజీపీ స్పెషల్ కలెక్టర్ బాపిరెడ్డి, ఏఎస్పీ హిమవతి, తెలుగుగంగ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ హరినారాయణరెడ్డి, సోమశిల ప్రాజెక్ట్ సూపరెండెంట్ ఇంజనీర్ వెంకటరమణారెడ్డి, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరక్టర్ కేవీసాంబశివారెడ్డి, డ్వామా ప్రాజెక్ట్ డైరక్టర్ వెంకట్రావ్, డిపిఒ ఎం.ధనలక్ష్మి, ట్రాన్స్‌కో ఎస్‌ఈ విజయకుమార్‌రెడ్డి, నెల్లూరు ఆర్‌డిఓ మలోలలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



**బుచ్చి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకున్న పెనుబల్లి హైస్కూల్ గణిత ఉపాధ్యాయుడ్ని గ్రామ సర్పంచ్ ఓడా పెంచలయ్య, కోవూరు మార్కెటింగ్ డైరక్టర్‌జొన్నవాడ ప్రసాద్, జొన్నవాడ దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ రఘురామయ్య, విద్యాకమీటి చైర్మన్ కావేటి కృష్ణయ్య, ఉత్తమ ఉపాధ్యాయులు పణేంద్రకుమార్ ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పివి రత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఫణేంద్రకుమార్‌ని, పరమేశ్వర్‌రావుని సన్మానించారు.

## నిర్దిష్ట గడువు లోపు పరిష్కారం అందించండి

**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో నిర్వహిస్తున్న స్పందన వేదికలో అందే ఫిర్యాదుల పరిష్కారంలో అధికారుల అలసత్వాన్ని సహించబోమని నిర్దిష్ట గడువు లోపు పరిష్కారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత వెల్లడించారు. కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో ముందుగా డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం ద్వారా ఉదయం 9:30 గంటల నుంచి 10:30 గంటల వరకు ప్రజల సమస్యలను ఫోన్ ద్వారా తెలుసుకుని సంబంధిత అధికారులకు కమిషనర్ సూచనలు జారీ చేశారు. అనంతరం ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలను స్వీకరించి గడవు లోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి విభాగం ఉన్నతాధికారి తమకు సంబంధించిన ఫైళ్లు పెండింగ్‌లో లేకుండా జాగ్రత్తలు వహించాలని, సూచించిన గడువు లోపు సమస్యలు పరిష్కారం కావాలని కమిషనర్ స్పష్టం చేశారు. స్పందన వేదికలో డయల్ యువర్ కమిషనర్ ద్వారా 30, కార్యాలయం వేదికగా 29 విజ్ఞప్తులను అందుకున్నామని, గడువు లోపు పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు.







## ఉత్తమ జాతీయ ఉపాధ్యాయుడిగా వై.వి.రామిరెడ్డి



**విజయమూరు, సెప్టెంబర్5,ప్రభాతవార్త:** వింజమూరు నివాసి, వెంకటేశ్వర విశ్వవిద్యాలయ రసాయన శాస్త్ర ప్రొఫెసర్ వై.వి.రామిరెడ్డి సోమవారం జరిగిన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేతులమీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డును అందుకున్నారు.వై.వి.రామిరెడ్డి ఇప్పటివరకు 20మంది పిహెచ్‌డి విద్యార్థులకు, ఆరుమంది ఎం.ఫిల్ విద్యార్థులకు రీసెర్చ్ గైడ్‌గా వ్యవహరించారు. 68పరిశోధనాపత్రాలను ప్రచురించారు. 80జాతీయ , అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొన్నారు. ప్రస్తుతం కర్నాటక కేంద్రీయ విశ్వవిద్యాలయ కౌన్సిల్ సభ్యులుగా, కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వశాఖ సభ్యులుగా , ఎపిఆర్‌ఎస్‌ఎం రాష్ట్ర కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి చేతులమీదుగా అవార్డు తీసుకోవడంతో ఈప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వారి కుటుంబ సభ్యులు సంబరాలు జరుపుకున్నారు.

## శంఖవరంలో టిడిపి సభ్యత్వ నమోదు



**వింజమూరు,సెప్టెంబర్5,ప్రభాతవార్త:** వింజమూరు మండలం శంఖవరంలో తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, స్థానిక గ్రామకమిటీ అధ్యక్షుడు భూమిరెడ్డి పెంచలరెడ్డి, మాజీ సర్పంచ్ బక్కా పోలయ్య సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని అధికమంది సభ్యులను చేర్పించారు. ఈసందర్భంగా చల్లా మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం తీసుకోవడం వలన సభ్యులకు , వారి కుటుంబ సభ్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు . సభ్యులకు ఏదైనా ప్రమాదం జరిగినా పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయఢంకా మోగిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఆరికొండ శ్రీనివాసులు, నాయకులు బక్కా పెంచలయ్య, పెదపెంచలయ్య, కొమ్ము శ్రీనివాసులు, పెంచలయ్య, భూమిరెడ్డి పవన్, సిసింద్రీ, దివాకర్‌రెడ్డి, కొండారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి,నర్సింహారెడ్డి, పద్మారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వివేకానంద కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం



**వింజమూరు, సెప్టెంబర్5,ప్రభాతవార్త:** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని వింజమూరు పట్టణంలో పలు పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక వివేకానంద కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్స్‌పాల్ మద్దూరు గోపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో బాధ్యతాయుతమైందని, సాధారణ ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతిస్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు. ఆయన జన్మదినోత్సవాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఉపాధ్యాయులందరికీ గర్వకారణమన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, వెంగయ్య, అధ్యాపకులు దొరసానమ్మ, కోటేశ్వరమ్మ, పద్మజ, సంపూర్ణమ్మ, నాయబ్‌రసూల్, రామిరెడ్డి , అన్వర్, ఉమామహేశ్వరి, రాధ, పెంచలరావ్, బాలిరెడ్డి, రియాజ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు .

## అమ్మఒడితో అధికారంలోకి వచ్చిన జగన్



**నెల్లూరు 5, ప్రభాతవార్త-వైద్యం:** తాను అధికారంలోకి వస్తే అమ్మఒడిని ఒక ఇంట్లో ఎంతమంది చదివితే అంతమందికి అమ్మఒడి ఇస్తానని అధికారంలోకి వచ్చిన జగన్ ఇంటికి ఒక్కరికి కూడా అందించలేని పరిస్థితిలో ఉందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ మండిపడ్డారు. సోమవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో విద్యా ఆగ్రహదీక్ష పోస్టర్లను అబ్దుల్‌అజీజ్, నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డిలు ఆవిష్కరించారు. అనంతరం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్‌అజీజ్ మాట్లాడుతూ పాఠశాలల విలీనం పేరుతో వైకాపా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని వారు ఆరోపించారు. పీజీ విద్యార్థుల ఫీజు రీఎంబర్స్‌మెంటు రద్దు చేయలేని వైసీపీ విద్యార్థి సంక్షేమ ప్రభుత్వం ఏలా అవుతుందన్నారు. టీడీపీ హయాంలో పెంచిన సంక్షేమ హాస్టల్స్ విద్యార్థుల మెస్, కాస్మొటిక్ చార్జీలు ఇప్పటికీ కొనసాగుతున్నాయన్నారు. నిత్యవసర ధరలు రెట్టింపు అయినా మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచేందుకు వైసీపీ మీనమేషాలు లెక్కపెట్టడం ధౌర్భాగ్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.5లక్షల ఉద్యోగాల భర్తీ గాలికి వదిలేసి, కేవలం 10143 ఉద్యోగాలను ప్రకటించి చేతులు దులుపుకోవడం దారుణమని వారు ఆరోపించారు. పాఠశాలలు ప్రారంభమై నెలలు గడుస్తున్నా విద్యార్థులకు అందాల్సిన యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు పూర్తిస్థాయిలో అందలేదని వారు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులను భర్తీ చేయకుండా వైసీపీ నిర్లక్ష్యం చేస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థి సంక్షేమం టీడీపీతోనే సాధ్యమన్నారు. విద్యార్థి సంక్షేమానికి పూర్వ వైభవం రావాలంటే చంద్రబాబునాయుడు అధికారంలోకి రావాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్.వసీం, కె.రమేష్, నౌషాద్, యశ్వంత్, రామకృష్ణ, నరసింహులు, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

## చిరునవ్వుతో పాఠాలు బోధించేది గురువు ఒక్కరే



**నెల్లూరుటౌన్,సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** తనకు ఎన్ని బాధలున్నా కూడా చిరునవ్వుతో పాఠం చెప్పే గొప్పవ్యక్తి గురువు ఒక్కరేనని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కొర్రపాటి మురళీమోహన్ అన్నారు.పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్,కారి ్తకేయ పౌండేషన్ సంయుక్త ఆద్వర్యంలో సోమవారం సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతి సంధర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగింది.ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్.గిరిధర్‌సింగ్ , ఎ.వెంకటలక్ష్మి,బి.శ్రీనివాసులురెడ్డి,ఎమ్.పార్వతి,కె.వెంకటరమణమ్మ,జివి.సురేష్‌బాబు,జమ్మలమడుగుకు చెందిన వి.రాజగోపాల్‌రెడ్డి,బి.శ్రీనివాసులు,విఎన్.భార్గవలను ఘనంగా సత్కరించారు.ఈకార్యక్రమంలో సభాధ్యక్షులుగా వి.పార్ధసారధి,వై.చంద్రశేఖర్‌రెడ్డి,నిర్వాహకులు కె.మురళీమోహన్‌రాజు,కేతా సుధాకర్‌రెడ్డి, యెగా ఉపాధ్యాయులు ముత్యాలరవీంద్ర,ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా నులిపురుగుల నివారణా మాత్రల పంపిణీ



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** నులిపురుగుల నివారణకు సంబంధించిన ఆల్‌బెండజోల్ మాత్రల పంపిణీ జిల్లాలో పక్కాగా జరపాలని జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఆదేశించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆయన సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ నులిపురుగుల వల్ల పిల్లలో రక్తహీనత ఏర్పడుతుందని ఫలితంగా చురుకుతనం కోల్పోయి నీరసించిపోతారన్నారు. దీనివల్ల పనులలో..చదువులో వెనుకబడ్తారన్న ఆయన అలా జరక్కుండా వుండాలంటే ప్రతి 6 నెలలకొకొసారి నులిపురుగుల నివారణా మాత్రలు మింగించాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం నులిపురుగులను నిర్మూలించే ఆల్‌బెండజోల్ మాత్రలను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్న జేసీ జిల్లాలో 19 సంవత్సరాలలోపున్న 5 లక్షలమంది పిల్లలతో మింగించాలన్నారు. కాగా ఈ కార్యక్రమంలో డిఆర్వో వెంకటనారాయణమ్మ, జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పెంచలయ్య, జిల్లాపరిషత్ సీఈఓ వాణి, డీసీహెచ్ఎస్ డాక్టర్ రమేష్‌నాథ్, డాక్టర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ స్పందనకు వెల్లువెత్తిన అర్జీలు



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జరిగిన స్పందన కార్యక్రమానికి అర్జీలు వెల్లువలా వచ్చాయి. వ్యక్తిగత సమస్యలు పరిష్కరించాలని..సామూహిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు స్పందనకు వినతిపత్రాలను అందజేశారు. జేసీతో పాటు డిఆర్వో వెంకటనారాయణమ్మ, జిల్లాపరిషత్ సీఈఓ వాణి, ఉపాధికల్పనాధికారి సురేష్‌కుమార్‌లు ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ రవీంద్ర, డీటీసీ చందర్, సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరక్టర్ రమాదేవి, మైనారిటీ సంక్షేమశాఖాధికారి కనకదుర్గాభవాని, దివ్యాంగుల సంక్షేమశాఖాధికారి రాజకుమారి తదితరులు పాల్గొన్నారు. రైతుల ఆత్మహత్యలపై అధ్యయనానికి వినతి రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలపై అధ్యయనం చేయాలని కోరుతూ బిజెపి నేత, నమామిగంగే రాష్ట్ర ప్రముఖ్ మిడతల రమేష్ స్పందనకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో జగన్ సర్కార్‌పాలనలో 1054 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్న ఆయన మూడు రోజుల క్రితం ఒకేరోజు ముగ్గురు అన్నదాతలు ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర కల్పించకపోవడం, కరవు, ప్రకృతి వైపరీత్యాలు రైతుల ఆత్మహత్యలకు కారణాలుగా పేర్కొన్న రమేష్ రైతుల బలవన్మరణాలపై ఒక అధ్యయనం చేయాలన్నారు. జిల్లాలో ధాన్యం రైతుల పరిస్థితి దయనీయంగా వుందన్న ఆయన గిట్టుబాటు ధర లభించక రైతులు ధాన్యం పండించాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాపూరు తహసీల్దార్‌పై ఫిర్యాదు కండలేరు ముంపు గ్రామమైన పెనుబర్తికి సంబంధించి పునరావాసం కల్పించే విషయంలో రాపూరు తహసీల్దార్ అవకతవకలకు పాల్పడ్డారంటూ బి,శేఖర్ తదితరులు స్పందనకు వినతిపత్రం అందజేశారు. ముడుపులు స్వీకరించి పునరావాసకేంద్రంలో ఇండ్లస్థలాలు కేటాయించిన పలువురికి తిరిగి నెల్లూరుబిట్-1లోని కొత్తూరులో ఇళ్లస్థలాలు కేటాయించాలని ఆర్‌డిఓకు సిఫార్సు చేశారని వారా వినతిపత్రంలో పేర్కొన్నారు.చెట్లను అక్రమంగా నరికారంటూ ఫిర్యాదు నెల్లూరురూరల్ మండలం మట్టెంపాడులో తాము కొనుగోలు చేసిన తోటలోని జామాయిల్‌చెట్లను అక్రమంగా నరికి తరలించారని దామా విజయకుమార్ స్పందనకు ఫిర్యాదు చేశారు. భూసర్వే చేయించాలంటూ వినతి దగదర్తిలోని తమ పొలాన్ని సర్వే చేయించాలని కోరుతూ ముసునూరుకు చెందిన కోవూరు శేషయ్య స్పందనకు వినతిపత్రం అందజేశారు. పొలం ఎక్కడుందో చెప్పాలని..సర్వే చేయించాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఫలితం కనపడడం లేదని ఆయన ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.

## పార్థివదేహా భద్రత రూంకి స్థలం కేటాయించండి



**బుచ్చి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలకం పంచాయితీలో పార్థివదేహా భద్రతకు రూం కేటాయించాలని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు,గౌరవాధ్యక్షులు దరి ్శబాల నరసింహరావు,లయన్స్ క్లబ్ మెంబర్లు తిరివీధి రాజా,బాస్కర్,గుబ్బా లక్ష్మీనారాయణ లు చైర్మన్ పర్సన్ మోర్ల సుప్రజకి, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ నిర్వాహకులు మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెంలో అనేక మంది బాడుగ ఇండ్లలో జీవిస్తున్నారని తెలిపారు.ఎవ్వరైనా మృతి చెందితే వెంటనే కాళీ చేయిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నగరపాలక పంచాయితీలో స్థలం కేటాయిస్తే తమ సొంత నిదులు ఒక గదిని నిరా ్మణం చేసి ఇస్తామని వారు చైర్‌పర్సన్‌కి విన్నవించారు.వెంటనే స్పందించిన ఆమె స్థలం కేటాయిస్తామని హామి ఇచ్చారు.

## గౌరవ డాక్టరేట్ అందుకున్న కుసుమ విజయ

**నెల్లూరుటౌన్,సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** కరోనా సమయంలో ఎంతో మందికి సేవలు చేసినందుకు ఇంటర్నేషనల్ కౌన్సిల్,ఆసియా వేదిక్ కల్చరల్ పౌండేషన్ ఆద్వర్యంలో తమిళనాడు రాష్ట్రంలోని హోసూర్‌లో ఉన ్న క్లారిష్టహోటల్ నందు హైదరాబాద్ ఆదిత్యనగర్‌కు చెందిన సమాజ సేవకురాలు కుసుమ విజయ గత ఎనిమిది సంవత్సరాలుగా ఎంతో మందికి సేవలందిస్తూ కరోనా సమయంలో ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా సేవలిందించింది.ఆమె సేవల్ని కొనియాడుతూ కరోనా కష్టకాలంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎంతో మందికి సేవలు చేసినందుకు వారి సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందించారు. ఈకార్యక్రమానికి రచయిత సినీ దర్శకులు శుభశ్రీరాజన్,నిర్వాహకులు నంబీరాజు,మాజీ శాసనసభ్యులు మనోరంజన్,మురళీమోహన్‌రాజు,వివిధ రాష్ట్రాలకు చెందిన సమాజసేవకులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆశ్రమం అభివృద్ధికి కృషి: ఆదాల



**నెల్లూరురూరల్, సెప్టెంబరు5 ప్రభాతవార్త:** పల్లెపాడు గాంధీ ఆశ్రమం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకరరెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం నగరంలోని క్యాంప్ కార్యాలయంలో ఆశ్రమ కమిటి సభ్యులు సుమంత్‌రెడ్డి, రామిరెడ్డి, అల్లాభక్షు తదితరులు ఆదాలను కలసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆఆయన మాట్లాడుతూ, ఆశ్రమ అభివృద్ధి కోసం కేంద్ర పర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డితో సంప్రదిస్తామన్నారు. ఆశ్రమ అభివృద్ధికి ప్రణాళికను రూపొందిస్తామని వివరించారు.

## రూరల్లో ఘనంగా గురుపూజోత్సవం

నెల్లూరురూరల్, సెప్టెంబరు5 ప్రభాతవార్త: రూరల్ పరిధిలో వివిద పాఠశాలలు, విద్యాకేంద్రాల్లో సోమవారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుజబుజనెల్లూరు శేషు ఆంగ్ల మాధ్యమ పాఠశాల్లో గురుపూజోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక కార్పొరేటర్ బద్దెపూడి నరసింహగిరి ఉపాధ్యాయలను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. మాజీ ఎంపిటిసి, కరస్పాండెంట్ బి.శేషుయాదవ్ ఈసందర్భంగా మాట్లాడుతూ, గురుపూజోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకుని భావిభారత పౌరులుగా జీవిత విజయ సోపానాన్ని చేరుకోవాలన్నారు. గరువు నేర్పే విద్య, క్రమశిక్షణ వారి జీవితాలకు బంగారుబాట వేస్తుందన్నారు. గురువులే బాలల భవిత నిర్దేశకులని ఉద్భోధించారు. ప్రిన్సిపల్ చాముండేశ్వరి, హెచ్.యం జస్వంత్, ఉపాధ్యాయులు టిప్పు, శశికళ, షావుల్ తదితరులు పాల్గొన్నారు.

## మందాటి చెరువు కలుజు గేట్లను ఎత్తిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి, సెప్టెంబరు 5 ప్రభాతవార్త:** ముసునూరు మందాటి చెరువు కలుజు గేట్లను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సోమవారం ఎత్తివేశారు. ముసునూరుకు చెందిన దుగ్గిరాల కరుణాకర్ మందాటి చెరువులో చేపలు పెంచుకుంటూ ఆయన ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబ సభ్యులు చేపలు పట్టుకునేందుకు వీలుగా ఎమ్మెల్యే కలుజు గేట్లను ఎత్తివేశారు. దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ మృతి చెందడంతో ఆ కుటుంబానికి వైసిపి అండగా నిలిచి ఆదుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ పరంగా ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటున్నామన్నారు. మందాటి చెరువులో నీరు వదిలి చేపలు పట్టుకునేలా చర్యలు చేపట్టామన్నారు. ఈ కుటుంబానికి తనవంతు బాధ్యతగా ఆదుకుంటానన్నారు. ఇంటి పెద్ద అయిన కరుణాకర్ చనిపోవడంతో ఇద్దరు బిడ్డల్ని చూసి ఎంతో బాధ కల్గిందన్నారు. ఆయన చనిపోతూ రాసిన సూసైడ్ నోట్‌లోని వైసిపి నేత కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డిపై నాన్‌బెయిల్‌బుల్ కేసులు పెట్టడం జరిగిందన్నారు. అరెస్ట్ చేసి సబ్‌జైలుకు పంపడం కూడా జరిగిందని తెలిపారు. చట్టానికి ఎవరూ అతీతులు కారన్నారు. చట్టం తన పని తాను చేస్తుందన్నారు. దళితుల పట్ల ముఖ్యమంత్రి ఎంత బాధ్యతగా వ్యవహరిస్తున్నారో అందరికి తెలిసిందేనన్నారు. కరుణాకర్ కుటుంబాన్ని సహృదయంతో అందరం ఆదుకోవాలే తప్ప రెచ్చగొట్టే విధానాలు మంచిది కాదన్నారు. కొంతమంది వస్తుంటారు, పోతుంటారని రెచ్చగొట్టి ఆ కుటుంబానికి అన్యాయం చేయవద్దన్నారు. ఇప్పటికే ప్రభుత్వం తరపున 4 లక్షల 25 వేలు అందజేయడం జరిగిందన్నారు. మిగిలిన డబ్బులు కూడా త్వరలో అందజేస్తారన్నారు. ఆరు వేలు పెన్షన్ కూడా వస్తుందన్నారు. చట్ట పరిధిలో అందాల్సిన సహాయం వైసిపి ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్, ఇరిగేషన్ డిఇ రమణరావు, మత్స్యశాఖ అధికారులు, కరుణాకర్ తండ్రి యలమందయ్య, వైసిపి నేతలు కుందుర్తి సోదరులు, పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజనేయులు, కాంగ్రెస్ నేత ఇంటూరి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవప్రదమైనది



**బుచ్చి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెంలోని ఎంపిడిఓ సమావేశం మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి,నగరపాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ ఉపాధ్యాయులను, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు ఎంతో ఓర్పు,సమాజం పట్ల అవగాహన మంచి లక్షణాలు కలిగిన వ్యక్తులకు మాత్రమే ఉపాధ్యాయ వృత్తి స్వీకరించే అర్హత కలిగి ఉంటారని తెలిపారు. ప్రతి విద్యార్థి చిన్నతనం నుండే పెద్దలపట్ల గౌరవం,వినయ విదేయతలు కలిగి ఉండాలని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవప్రదమైనది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డులు అందుకున్న ఎం వెంకటరెడ్డి పెనుబల్లి హైస్కూల్,పివికె ప్రసాద్ కట్టుబడిపాళెం మెయిన్ పాఠశాల ఉపాధ్యాయులను అతిధులు మరియు ఎంపిడిఓ నరసింహరావు,ఎంఇఓ దిలీప్‌కుమార్ ఘనంగా సన్మానించారు. అనంతరం మండల స్థాయిలో రామచంద్రాపురం స్కూల్ ఉపాధ్యాయురాలు ఎన్ విజయనిర్మల, ఇస్కపాళెం పాఠశాల ఉపాధ్యాయురాలు యు.కుసుమ,కట్టుబడిపాళెం పాఠశాల ఉపాధ్యాయురాలు సిహెచ్ గిరిజాకుమారిని శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అవార్డు గ్రహీత గండికోట సుధీర్‌కుమార్,మల్లేశ్వరరెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జలదంకిలో వృద్ధురాలు దారుణహత్య



**జలదంకి,సెప్టంబర్5,ప్రభాతవార్త:** మండలకేంద్రమైన జలదంకిలో వృద్ధురాలు దారుణహత్యకు గురైంది.పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో,విద్యుత్ సబ్‌స్టేషన్‌కు అతి సమీపంలో ఈఘటన చోటుచేసుకుంది .ఆదివారం రాత్రి జరిగిందని భావిస్తున్న ఆహత్య గ్రామస్తులను ఉలికిపాటుకు గురిచేసింది.ఏడుపదులు దాటిన ముదుసలిని అత్యంత కిరాతకంగా గొంతుకోసి ఉసురుతీసిన దుండగుల దుశ్చర్యను అందరు ముక్తఖంఠంతో ఖండిస్తున్నారు.దీనికి సంబందించి స్తానికులు కదనం మేరకు వివరాలు ఇలావున్నాయి.జలదంకి పంచాయతీ పరిధిలోని కమ్మపాళెం వాసి మానీడు. పుల్లపనాయుడు,కొండమ్మ దంపతులు తమకు గల వ్యవసాయ పొలంగట్టున కె.యు రోడ్ సమీపంలో రేకుల షెడ్ వేసుకొని వ్యవసాయంతో పాటు చిన్న బడ్డీ కొట్టు నిర్వహిస్తూ జీవనం సాగించేవారు.అయితే గత మూడేళ్ళ క్రితం యజమాని పుల్లపనాయడు మృతి చెందాడు.అనంతరం ముసలామె కొండమ్మ(70) కొంతకాలం షెడ్‌లోనే వుంటూ వుండేది.ఇటీవల ఆమెకు అనారోగ్య సమస్య తలెత్తడంతో నెల్లూరులో వుంటున్న తన తమ్ముడి వద్దకు వెళ్ళి ఆసుపత్రిలో నయం చేయించుకొని తిరిగి గ్రామానికి విచ్చేసింది.వచ్చినప్పటినుంచి మృతురాలు రాత్రివేళ గ్రామంలోనే తలదాచుకొని పగటివేళ షెడ్ వద్దకు వెళ్ళి బీడీ,చుట్ట అమ్ముకొని మరలా సందకాడకి గ్రామంలోని వచ్చేది. యదా విదిగా ఆదివారం ఉదయ ఆమెషెడ్ వద్దకు వెళ్ళి రాత్రికి గ్రామానికి రాలేదని అక్కడివారు చెప్పడాన్నిబట్టి తెలుస్తు.సోమవారం ఉదయం గ్రామానికి చెందిన మరో వృద్ధురాలు తన పొలంలోకి వెళుతూ రోడ్‌పై నిలబడి కొండమ్మను కేకేసింది.తలుపు వారాకిలిగా వేసి పలకక పోయేసరికి అనుమానం వచ్చిన ఆమె సబ్‌స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్‌కు విషయం చెప్పింది వారిరువురు వచ్చి పరికించి చూడగా కొండమ్మ రక్తపు మడుగులో పడివుండడాన్ని గమనించి ఆమె చిన్నకుమారుడు మాధవకు సమాచారం అందజేశారు.దీంతో హత్య విషయం దావనంలా వ్యాపించింది.అమ్మో అంటూ గ్రామస్తులతో పాటు,జలదంకి వాసులు చూసేందుకు గుంపులు,గుంపులుగా తరలి వెళ్ళారు.పెద్దామె వంటి మీదవున్న నగలు కోసమేఈ ఆఘాతుకానికి కిరాతకులు తెగబడి వుంటారని అందరూ అనుమానం వ్యక్తం చేస్తున్నారు.పరిశీలించిన కలిగిరి సి.ఐ...ముసలమ్మ హత్య ఉదంతం తెలుసుకున్న కలిగిరి సి.ఐ సాంబశివారావు హుటాహుటిని జలదంకి విచ్చేసి ఘటనా స్తలాన్ని పరిశీలించారు.వివరాలు సేకరించారు.కమ్మపాళెం వెళ్ళి గ్రామస్లులను వాకబుచేశారు.మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.డాగ్ స్క్వాడ్‌ను రప్పించారు.నేరుగా డాగ్ మృతురాలి వద్దనుంచి షెడ్ వెనుకబాగంలో తచ్చాడి అనంతరం వ్యవసాయ పంపసెట్ షెడ్‌లోకి వెళ్ళింది.అక్కడనుంచి సబ్‌స్టేషన్ ప్రాంగణంలో కలియ తిరిగింది .నెల్లూరునుంచి క్లూస్‌టీం బృందం కూడా పరిశీలించి వేలిముద్రలు సేకరించారు.నెల్లూరు క్రైమ్ డి.ఎస్.పి శివాజీరాజు ఘటనా స్తలాన్ని పరిశీలించారు.సి.ఐతో చర్చించారు.పలు సూచనలు సలహాలు ఇచ్చారు.శవాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ తెలియజేశాడు.ఆయన వెంట జలదంకి ఎస్.ఐ ఆంజనేయులుతో పాటు సిబ్బంది వున్నారు.

## “నాసేనకోసం నావంతు” ను విజయవంతం చేయండి



**నెల్లూ్లరు,సెప్టెంబరు5 ప్రభాతవార్త-విద్య :** రాష్ట్ర అభివృద్ధికోసం, ప్రజా సంక్షేమం కోసం నిస్వార్ధంగా పనిచేస్తున్న తమ పార్టీకి సాసేన కోసం నావంతు కార్యక్రమంలో భాగంగా ప్రజలు, మెగా అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్దసంఖ్యలో విరాళాలు ఇవ్వాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌చెన్నారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని స్థానిక ఆపార్టీ జిల్లా ప్రధానకార్యాలయంలో నాయకులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉమ్మడి నెల్లూరు జిల్లానుండి మొదటి విడతగా సేకరించిన రూ.55555 నగదును జిల్లా అధ్యక్షునికి అందించారు. ఈ సందర్భంగా మనుక్రాంత్‌చెన్నారెడ్డి మాట్లాడుతు నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేయ్యాలనే నిశ్చయంతో తమ అధినేత పవన్‌కళ్యాణ్ విలాసవంతమైన జీవితాని సైతం త్యాగం చేసి సాధారణ జీవితాన్ని గడుపుతున్నారన్నారు. పార్టీనీ ఆర్ధికంగా బలోపేతం చేయటంలో భాగంగా ప్రకటించిన నాసేనకోసం నావంతు కార్య క్రమం ద్వారా అందరూ వారికి తోచినంత సహాయం అందించాలని కోరారు. పార్టీ నాయకులు, అనుభంద సంఘ నాయకులు, కార్యకర్తలు ఈ అంశాన్ని విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అలాగే పార్టీ ప్రోగ్రామ్‌కమిటి కోఆర్డినేటర్ శివ శ్రీనివాస్ పిలుపు మేరకు జిల్లా నాయకులు తొలి విడతగా భారీ మొత్తాన్ని సేకరించటం అభినందనీయమన్నారు. అధికార పార్టీ నియంతృత్వ దోరణిని అడ్డుకునే శక్తి తమకే ఉందని ప్రజలు తమ పార్టీని ఆదరించాలని కోరారు.అనంతరం జిల్లానుండి సేకరించిన నగదును పార్టీ రాష్ట్ర శాఖ ఖాతాకు ఆన్‌లైన్‌ద్వారా పంపించారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర కార్యదర్శి దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, జిల్లా ప్రధానకార్యదర్శి గునుగుల కిషోర్, నాయకులు ప్రశాంత్‌గౌడ్, వెంకటేశ్వర్లు, ఎన్.రామచైతన్య, ఉదయ్‌రాయల్, షాహుల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ 70 లక్షలతో అన్నదాన సత్రం



**బిట్రగుంట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వ ర స్వామి దేవస్థానంలో స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 70 లక్షల రూపాయలతో కార్య నిర్వహణాధికారి పాలనా భవనం, అన్నదానసత్ర నిర్మాణం చేపడుతున్నట్లు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. మండల కేంద్రమైన బోగోలు శ్రీ షిర్డీ సాయిబాబా కళ్యాణ మండపంలో సోమ వారం అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కృష్ణకుమార్ బచ్చు, సంధ్య దంపతులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బోగోలు మండలంలో ప్రవాసాంధ్రులైన వీరు జన్మభూమి రుణం తీర్చుకోవాలనే సదుద్దేశంతో కోట్లాది రూపాయలతో ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారని ఆ క్రమంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించి అన్నదాన సత్ర నిర్మాణానికి, నూతన కార్యాలయ భవన నిర్మాణానికి 70 లక్షల రూపాయలు విరాళం ఇచ్చేందుకు ముందుకు రావడం ఎంతైనా హర్షించదాయకమన్నారు. ఇప్పటికే వారు బోగోలు పంచాయతీ కార్యాలయ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి పంచాయతీకి ఆదాయవనరుగా అప్పజెప్పడం జరిగిందన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో అందుబాటులో కళ్యాణమండపం, శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం, శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ జీర్ణోద్ధరణ పనులు, కొండ బిట్రగుంటలో గరుత్మంతుడు, ఆంజనేయస్వామి విగ్రహాలు ఏర్పాటు చేశారన్నారు. ట్రస్ట్ చైర్మన్ కృష్ణమోహన్ బచ్చు మాట్లాడుతూ తన సోదరి ఆశయాల మేరకు మండలాన్ని దత్తత తీసుకొని పాలనాపరమైన ఎలాంటి వివాదాలకు తావివ్వని అభివృద్ధి కార్యక్రమాలకు పాలకులు సహకరిస్తే ప్రజలకు ఉపయోగపడే విధంగా చేపట్టేందుకు ముందుకు రావడం జరుగుతుందన్నారు. అంతకుముందు ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి, ఇవో రాధాకృష్ణలు కృష్ణకుమార్ బచ్చు, సంధ్య దంపతులు, శనగల శేషాద్రి వాసు దంపతులను కొండబిట్రగుంట దేవస్థాన అర్చకులచే వేద ఆశీర్వాదం ఇవ్వగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఆర్గనైజర్ డాక్టర్ ఆనందసాగర్, మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, వైసిసి సీనియర్ నేత టి.పెంచలయ్య, సాయి సేవకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తిప్పలో గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే



**బిట్రగుంట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** బోగోలు మండలం బోగోలు పంచాయతీలోని కప్పరాళ్ళతిప్ప గ్రామంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి విస్తృతంగా పర్యటించారు. గడపగడపకు జగనన్న ప్రభుత్వంలో అందుతున్న పథకాలు గురించి లబ్దిదారులకు వివరిస్తూ పథకాల వల్ల లబ్దిచేకూరుతుందా లేదా అని ఆరా తీశారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికి సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్య మంత్రికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపిడివో కళాధర్‌రావు, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, మండల అధికారులు, సచివాలయ సిబ్బందితో పాటు వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, పార్టీ నేతలు టి.పెంచలయ్య, టి.రమణయ్యానాయుడు, గందూరు శ్రీనివాసులు, సాల్మన్‌రాజు, షమీవుల్లా, డేవిడ్‌పాల్, సుంకే మాల్యాద్రి, గ్రామ సర్పంచ్ అనిత పాల్గొన్నారు.

## చేతివృత్తులకు ప్రోత్సాహం అందించేది జగన్ ప్రభుత్వమే



**బిట్రగుంట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** స్వయం ఉపాధికి ఆర్థికంగా భరోసా ఇచ్చి లబ్ది చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కప్పరాళ్ళతిప్పలో సోమవారం ఆయన పర్యటనలో ఇస్త్రీ చేస్తున్న బండి వద్దకు వెళ్లి ప్రభుత్వ ప్రోత్సాహం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సరదాగా వారిని ప్రోత్సహించేందుకు స్వయంగా ఆయన బట్టల్ని ఇస్త్రీ చేశారు. ఈ హఠాత్ పరిణామానికి పార్టీ శ్రేణులు, అధికారులు నివ్వెరపోయారు.

## బోగోలులో ఉపాధ్యాయ దినోత్సవాలు



**బిట్రగుంట, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** బోగోలు మండలంలో సోమవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించారు. కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ రాజారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉలవపాడు మండలం చాగల్లు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయరాలు సన్నపరెడ్డి అంజమ్మ, ఆర్ఎస్ఆర్ కళాశాల సీనియర్ అధ్యాపకులు రమేష్‌ను యాజమాన్యం తరపున సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ సునీల్‌రెడ్డి, పాలనాధికారి రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కిరణ్‌కుమార్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.
రామిశెట్టి వెంకట సుబ్బారావు ట్రస్ట్ ఆధ్వర్యంలో... మండలంలోని అల్లిమడుగు పంచాయతీ కడనూతల దళితవాడలోని మండల పరిషత్ ఉపాధ్యాయిని వనజాకుమారి, గీతలను ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామిశెట్టి వెంకట సుబ్బారావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ప్రతినిధి మెతుకు రాజేశ్వరి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## చెన్నూరురోడ్డులో డివైడర్ వద్దంటు చైర్‌పర్సన్‌కి వినతి



బుచ్చి సెప్టెంబర్ 5 ప్రభాతవార్తబుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని చెన్నూరు రోడ్డులో డివైడర్ ఏర్పాటు వద్దని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఎంవి శేషయ్య ఆధ్వర్యంలో వ్యాపారస్తులు చైర్‌పర్సన్ మోర్ల సుప్రజకు, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డికివినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంవి శేషయ్య మాట్లాడుతు చెన్నూరురోడ్డులో ఇరువైపుల డ్రైన్ నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులు చేసేందుకు పూర్తి స్థాయిలో తాము సహకరిస్తామని తెలిపారు. కాని రోడ్డు మద్యలో డివైడర్ నిర్మాణం చేసినందువల్ల రోడ్డు చిన్నదైనందువల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతాయని వారు వివరించారు. ఈ సందర్భంగా వైస్‌చైర్మెన్ షేక్ షాహుల్ మాట్లాడుతు మొదటి డ్రైనేజి నిర్మాణం చేసి, విస్తరణ పనులు జరిగిన తరువాత అందరం కలుసుకొని చర్చించి నిర్ణయం తీసుకుంటామని వ్యాపారస్తులకు న్యాయం చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో చెన్నూరురోడ్డులోని వ్యాపారస్తులు టిడిపి నాయకులు దుగ్గిశెట్టి హరినాద్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయరాలిని సత్కరించిన అభ్యుదయ సేవా సంస్థ



**కావలి రూరల్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని సోమవారం కావలి అభ్యుదయ సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ అధ్యక్షులు సోమా శీనయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ యం.లేఖ సురేష్‌ను సంస్థ అధ్యక్షులు సోమా శీనయ్య సత్కరించారు. సంస్థ చైర్‌పర్సన్ ఎస్.విజయలక్ష్మీ మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా యం.లేఖ సురేష్ మాట్లాడుతూ భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుండి అంచలంచెలుగా ఎదిగి భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా ప్రజలకు సేవలందించారన్నారు. విద్యార్థులు అందరూ ఆయన ఆశమ సాధనకు కృషి చేయాలన్నారు. సంస్థ అధ్యక్షులు సోమా శీనయ్య మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌పై శ్రమిస్తూ ఉన్నత విద్యను బోధిస్తూ, ఉన్నత విలువలు నేరిస్తూ భావి భారత పౌరులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశంలో ఉన్నత విద్యా విధానం రూపకల్పన చేసిన ఘనత సర్వేపల్లికే దక్కుతుందన్నారు. ఉపాధ్యాయులు ఆయన బాటలో పయనించాలన్నారు. దేవుడు, గురువు ప్రక్కప్రక్కన వుంటే నేను మొదట గురువుకే నమస్కరిస్తానని తెలియజేసిన మహానుభావుడు కబీర్‌దాస్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కె.ఝాన్సీలక్ష్మి, ఎన్.మాధురి, యం.అలేఖ్య, కె.నటరాజ, ఎస్.వి.శశిధర్, కిరణ్‌కుమార్, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు జాకెట్లు పంపిణీ చేశారు.

## ఎమ్మెల్యే చొరవతో దివ్యాంగుల సొంతింటి కల సాకారం




**కావలి రూరల్, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చొరవతో దివ్యాంగులు కలలుకంటున్న సొంత ఇల్లు కల సాకారం కానుందని వైసిపి కావలి నియోజకవర్గ దివ్యాంగుల సంఘం అధ్యక్షులు పోసిన వెంకట్రావు తెలిపారు. గతంలో డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి దృష్టికి దివ్యాంగుల ఇళ్ళ సమస్యను తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ఆయన వెంటనే స్పందించి కావలి ఆర్డీవో, తహశీల్దార్‌లను సమస్యను పరిష్కరించాలని ఆదేశించారన్నారు. వారు విఆర్వోలకు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. వారు దివ్యాంగులకు సంబంధించిన లిస్ట్‌ను తహశీల్దార్‌కు ఇచ్చారని తెలిపారు. అయితే ఇప్పుడు మరలా దివ్యాంగులు వారి పరిధిలో వున్న సచివాలయాలలో దరఖాస్తు చేసుకోవాలని దివ్యాంగులను ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. దీంతో సోమవారం కావలి ఆర్డీవో ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఆర్డీవో శీనానాయక్‌ను దివ్యాంగులతో ఆయన కలిశారు. ఈ సందర్భంగా పోసిన మాట్లాడారు. మరలా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆర్డీవో శీనానాయక్‌తో మాట్లాడి దివ్యాంగులకు అతి త్వరలో ఇళ్ల స్థలాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారన్నారు. స్పందించిన ఆర్డీవో దివ్యాంగులందరూ వారివారి పరిధిలోని సచివాలయాలలో రెండు రోజుల్లో మీ వద్ద వున్న సర్టిఫికేట్లతో నమోదు చేసుకోవాలని తెలిపారన్నారు. వెంటనే స్థలాలు ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తానని ఆర్డీవో హామీ ఇచ్చారన్నారు. దీంతో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి, ఆర్డీవో శీనానాయక్‌కు ధన్యవాదాలు తెలిపారు. దివ్యాంగులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తే మరలా దివ్యాంగులతో భారీ స్థాయిలో ధర్నా చేపట్టడం జరుగుతుందని పోసిన వెంకట్రావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఆర్ ట్రస్టు ద్వారా రూ.82,500 ఆర్థికసాయం



కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో సోమవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార ్యక్రమంలో భాగంగా కోవూరు మండలం పెళ్లకూరు కాలనీకి చెందిన మానసిక వికలాంగులైన 8 సంవత్సరాల టి. మల్లీశ్వరికి నల్లపరెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా 20 వేలు ఆర్థిక సాయం అంద జేశారు. అదేవిధంగా ఇనమడుగు గ్రామంలో తన బిడ్డ చదువుకు ఆర్థికసాయం చేయాలని కోరగా ట్రస్టు ద్వారా 12,500 అందజేశారు. అదేవిధంగా బుచ్చి మండలం నాగమాంబాపురం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాయబ్ కుటుంబానికి ట్రస్టు ద్వారా రూ. 50 వేలు ఆర్థికసాయం అందజేశారు. డీఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, వవ్వేరు బ్యాంక్ చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీటి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత వసంత్‌కుమా ర్‌రెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, నేతలు ఉన్నారు.

## హెచ్‌పీసీఎల్ పానీ వాటర్ డ్రింక్ ప్రారంభం



**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** కోవూరులోని చౌదరి పెట్రోల్ బంక్ ఆవరణలో సోమవారం హెచ్‌పీసీఎల్ పానీ వాటర్ డ్రింక్‌ను హెచ్‌పీసీఎల్ మూడు రాష్ట్రాల సీజీఎం ఎస్. హరిప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు ఏసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఈ పానీ వాటర్ డ్రింక్‌ను ఒరిస్సా, బెల్గామ్, బళ్లారి, తదిత ప్రాంతాల్లో లాంచింగ్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇప్పటికే హెచ్‌పీ హ్యాపీ షాపీ అనే ఆన్‌లైన్ షాపీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హెచ్‌పీసీఎల్ ఔట్‌లెట్‌లలో 2045 వరకు పెట్రోల్, డీజిల్ 8 శాతం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో హెచ్‌పీసీఎల్ ఔట్‌లెట్‌లలో సీఎన్‌జీ, ఈవీ స్టేషన్స్, ఎల్ఎన్‌జీ హైడ్రోజన్ సీపీజీ కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి పెట్రోల్ బంక్‌లో వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో డీజీఎం బి. రవీంధర్, నెల్లూరు డీజీఎం భాస్కర్‌రెడ్డిలు ప్రసంగించారు. అనంతరం పెట్రోల్ బంక్ ప్రాంగణంలో పచ్చదనం కోసం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంక్‌లో ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించిన ఇద్దరు పెట్రోల్ బంక్ సిబ్బందికి ప్రత్యేక పారితోషకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. చౌదరి పెట్రోల్ బంక్ అధినేతలు సురేష్ చౌదరి, రవికుమార్ చౌదరి, జిల్లాలోని అన్ని హెచ్‌పీసీఎల్ డీలర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తిలలో ఉత్తమమైనది



**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తులలో సర్వోత్తమమైనదని, నేటి ఆధునిక విద్యార్థి లోకానికి ఉపాధ్యాయులు మార్గదర్శకం వహించారని తిరుపతి శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ వి. వెంకయ్య తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాలలో సోమవారం భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ నేటి డిజిటల్ సాంకేతిక యుగంలో ఉపాధ్యాయుని పాత్ర మరింత ప్రధానమైందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ డాక్టర్ ఎస్ రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తికే మరింత వన్నె తెచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి మురళీకృష్ణ, విభాగాధిపతులు అధ్యాపక బృందం ఉన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేర్నాటి విజయం తథ్యం



**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఎంపిక చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి ఆత్మీయ సమావేశం ఇనమడుగు గ్రామంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నేతలు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేర్నాటి శ్యామ్ సుందర్‌రెడ్డి విజయం తథ్యమని పేర్కొన్నారు. మూడు జిల్లాలకు సంబంధించి తొలి ప్రచార కార్యక్రమాన్ని కోవూరు నియోజకవర్గ పరిధిలోని కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనలతో ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు సమన్వయం చేసుకుని ప్రతి ఇంటిలోకి పట్టభద్రులకు ఓటు హక్కు ఉంటే వారిని స్వయంగా కలుసుకుని వైసీపీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని కోరాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దూర దృష్టితో పేర్నాటిని ఈ ఎన్నికల్లో అభ్యర్థిగా నియమించడంతో అప్పుడే ఆయన విజయం ఖరారైందన్నారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన పార్టీ అధ్యక్షులు ప్రత్యేకంగా సమన్వయం చేసుకుని పేర్నాటి విజయానికి కృషి అభ్యర్థికి కోవూరు నియోజకవర్గంలోనే అత్యధిక మెజార్టీ ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ పేర్నాటి శ్యామ్ సుందర్‌రెడ్డి మాట్లాడుతూ తొలి ప్రచారాన్ని కోవూరు నుంచే ప్రారంభించామని, నాపై నమ్మకం ఉంచి ముఖ్యమంత్రి తనను ఎంపిక చేయడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా పేరుపేరునా ఆయన నాయకులను ప్రజా ప్రతినిధులను శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డీఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, డీఎల్‌డీఏ చైర్మన్ విజయ కుమార్, వవ్వేరు బ్యాంక్ చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, ఎం. శ్రీనివాసులురెడ్డి, అచ్యుత్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## సర్వేపల్లి ఆదర్శప్రాయుడు



**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** : ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చి ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా ఎంపికై వాటికి వన్నె తెచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణన్ అందరికీ ఆదర్శప్రాయుడని నేతలు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఇనమడుగు గ్రామంలో సోమవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అటువంటి మహనీయుని అడుగుజాడల్లో నేటి యువత ముందుకు సాగాలని కొనియాడారు. డీఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధా కృష్ణారెడ్డి, డీఎల్‌డీఏ చైర్మన్ విజయకుమార్, వవ్వేరు బ్యాంక్ చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, ఎం. శ్రీనివాసులురెడ్డి, అచ్యుత్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం వినూత్న కార్యక్రమం



**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త** : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మేదస్సులో నుంచి వచ్చిన గడపగడపకు మన ప్రభుత్వం ఒక వినూత్న కార్యక్రమమని ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కొనియాడారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో సోమవారం గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్లమెంట్ సభ్యుడు ఆదాల ప్రభాకర్‌రెడ్డి నిధులు 5 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టిన వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మూడు సంవత్సరాల పరిపాలనలో ఒక్క ఇనమడుగు గ్రామంలోనే 17 కోట్ల మేర వివిధ పథకాల ద్వారా పార్టీలకతీతంగా అర్హులందరూ లబ్ది పొందారన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ద్వారా ప్రజలను స్వయంగా కలుసుకుని వారికి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందాయా లేదా అని తెలుసుకునేందుకు వీలు కలిగిందన్నారు. ప్రతి ఇంటిలో ఏదోక పథకం తప్పనిసరిగా అమలు జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన నవరత్నాలే శ్రీరామరక్ష అన్నారు. నవరత్నాల ద్వారా ప్రజలకు అనేక పథకాలు వారి ముంగిటకే చేరుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, వవ్వేరు బ్యాంక్ చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత వసంత్‌కుమార్‌రెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్, తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, గృహ నిర్మాణ శాఖ ఏఈ భాస్కర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్, పంచాయతీరాజ్ ఏఈ పరమేశ్వరలింగం, గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కళ్యాణి, వైసీపీ నేతలు నందగోపాల్‌రెడ్డి, జగన్, తదితరులు ఉన్నారు.

## చంద్రబాబుపై నిప్పులు చెరిగిన ప్రసన్న



**కోవూరు, సెప్టెంబరు 5 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగలేకపోయినా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి ఉరపభుత్వ పథకాలు అందజేస్తుంటే దానిని చూసి ఓర్వలేక మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం పైన, ముఖ్యమంత్రి పైన లేనిపోని ఆరోపణలు చేస్తూ కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి నిప్పులు చెరిగారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజయవాడలోని కొన్ని యూట్యూబ్ ఛానెళ్లను కోట్లాది రూపాయలతో మచ్చిక చేసుకుని ముఖ్యమంత్రి పైన, ప్రభుత్వంపైన లేనిపోని ఆరోపణలు చేయడమే కాకుండా రానున్న రోజుల్లో వైసీపీ ప్రభుత్వం రాదని, 70 మంది ఎమ్మెల్యేలకు సీట్లు కూడా ఇవ్వరని ఈ ఛానెళ్ల ద్వారా ప్రచారం చేయడం ఎంతవరకు సబబన్నారు. ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలను తీవ్రంగా చివాట్లు పెడుతున్నారని, పనిచేయని వారికి సీట్లు ఇచ్చేది లేదని వీరు చెప్పడంలో ఆంతర్యం ఏమిటన్నారు. పిల్లనిచ్చిన మామకే వెన్నుపోటు పొడిచి దొడ్డిదారిన ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు చరిత్ర రాష్ట్ర ప్రజలకు ఎరుకేనన్నారు. ఎన్ని వ్యవస్థలను మేనేజ్ చేసినా అనుకూల ఛానెళ్ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసినా రాష్ట్ర ప్రజానీకం నమ్మే పరిస్థితి లేదన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భూస్థాపితం కావడం కాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చంద్రబాబునాయుడు ప్రభుత్వంపై అవాకులు, చవాకులు మాట్లాడకుండా బుద్ధిగా హైదరాబాద్‌కు వెళ్లి మనవడితో ఆడుకోవాలేని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో డీఏబీ చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత వసంత్‌కుమార్‌రెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, వైసీపీ నేతలు ఉన్నారు.


మేకపాటి గౌతంరెడ్డి సంగం బ్యారేజీ
MEKAPATI GOUTHAM REDDY SANGAM BARRAGE
దివంగత అమాత్యులు గౌతముని ఆశయం సుమారు 5 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే బృహత్తర పథకం
మేకపాటి గౌతమ్‌రెడ్డి సంగం బ్యారేజీ నిర్మాణం
నాడు అపరభగీరధుడు డా॥ వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారిచే శంకుస్థాపన చేయబడి
నేడు ప్రారంభిస్తున్న శుభ తరుణం. మేకపాటి గౌతమ్‌రెడ్డి సంగం బ్యారేజీ
స్వర్గీయ డా॥వై.యస్.రాజశేఖర్ రెడ్డి, స్వర్గీయ మేకపాటి గౌతమ్ రెడ్డి గార్ల
కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమమునకు ముఖ్యమంత్రిగా తొలిసారి
ఆత్మకూరు నియోజకవర్గానికి విచ్చేయుచున్న
శ్రీ వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి
విగ్రహ ఆవిష్కరణ సమయం
ఉ॥ 10.00 గం॥లకు
వేదిక: మేకపాటి గౌతమ్ రెడ్డి సంగం బ్యారేజీ
మా హృదయపూర్వక స్వాగత సుమాంజలి...
బహిరంగ సభ: ఉ॥ 11.00 గం॥లకు
వేదిక : మండల కేంద్రమైన సంగం నుండి
కలిగిరికి వెళ్ళే మార్గంలో 3వ కీ.మీ. దగ్గర
మేకపాటి రాజమోహన్ రెడ్డి
మాజీ పార్లమెంట్ సభ్యులు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
మేకపాటి విక్రమ్ రెడ్డి
శాసన సభ్యులు, ఆత్మకూరు నియోజకవర్గం
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.